బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్ల సస్పెన్షన్

వనపర్తి, ఏప్రిల్ 7: బీఆర్ఎస్ క్రమశిక్షణను ఉల్లంఘించిన వార్డు కౌన్సిలర్లను పార్టీ నుంచి సస్పెన్షన్ చేస్తున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తేదీన మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో అనైతికంగా మద్దతు తెలిపినందుకు కౌన్సిలర్లు 28వ వార్డు మంజుగోపాల్, 12వ వార్డు అలివేలగోపాల్, 5వ వార్డు శాంతిరమేశ్‌నాయక్, 27వ వార్డు లక్ష్మీదేవమ్మను బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

- పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

పెబ్బేరు, ఏప్రిల్ 7: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ పేర్కొన్నారు. మండలంలోని బున్యాదిపురంలో ఏర్పాటు చేసిన 9వ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. క్రీడలతో యువతలో స్నేహభావం ఏర్పడుతుందన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కోదండరాంరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బుచ్చారెడ్డి, విజయగౌడ్, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

అలంపూర్, ఏప్రిల్ 7 : ఆరోగ్యమే మహాభాగ్యం, మనిషికి ఎన్ని సంపదలు ఉన్నా ఆరోగ్యం సరిగా లేకపోతే ఫలితం శూన్యమని వీఎస్టీ కేర్ సంజీవనీ డాక్టర్ సురేశ్ కుమార్ అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని బుక్కాపురం గ్రామంలో ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఆహార నియమాలు, తీసుకోవాల్సిన పద్ధతులు, కల్తీ ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ హరిప్రసాద్, నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధి పరుగు ఏమైంది?

విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ

వనపర్తి, ఏప్రిల్ 7: ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యావని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, బార్ అ సోసియేషన్ మాజీ అధ్యక్షుడు మున్నూర్ రవీందర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పట్టణాన్ని అభివృద్ధిలో పరుగెత్తిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణను మూలన పడేశారని ఎద్దేవా చేశారు. వీరు చేస్తున్న రాజకీయాలను చూసి ప్రజలు రాజకీయాలంటేనే అసహ్యించుకుంటున్నారన్నారు. రోడ్ల విస్తరణ బాధితులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్టహారం చెల్లించాలని, ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ తరపున బాధితులతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. గతంలోని బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ హయాంలో అవినీతి జరిగిందని ఆరోపణలు, ఆందోళనలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకొని చైర్మన్, వైస్‌చైర్మన్‌ను ఎంపిక చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు రాము, మండలాధ్యక్షుడు నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 7: అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్ పట్టుబడిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుజామున బీచుపల్లి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీసులు టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లు గొల్ల సింగోటం, గొల్ల ఆంజనేయులుపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

కొత్తకోట, ఏప్రిల్ 7: పట్టణంలోని 11వ వార్డుకు చెందిన జెటప్రోల్ బోగం బాలరాజు (45)కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జేఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకుడు సతీశ్‌రాజ్ మృతుడి ఇంటికెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జేఎం మిషేక్, నిక్సన్, శ్యామ్‌కుమార్, కర్ణకుమార్, కుమార్, ఏసు, రాజ్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-311821-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పట్టుకోండి చూద్దాం..!

- పోలీసులకు దొంగల సవాల్
- కేసులు పెడుతున్నా డోంట్‌కేర్
- భయాందోళనలో ప్రజలు

గద్వాల అర్బన్, ఏప్రిల్ 7: జిల్లా కేంద్రంతోపాటు జిల్లా పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో జిల్లా ప్రజలు హడలెత్తిపోతున్నారు. కొన్ని రోజులుగా దొంగలు ఎవరూ లేని సమయం చూసి ఇల్లును గుల్ల చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నారు. తాళం వేసిన ఇండ్లే దొంగలు లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో జిల్లా కేంద్రంలో వరుసగా ప్రతిరోజూ రాత్రి సమయంలో 3, 4చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. గడిచిన కొన్ని రోజులుగా దొంగల బీభత్సంతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేనే భయం పుట్టేలా వ్యవహరిస్తున్నారు. దొంగతనం జరిగిన ప్రదేశాల్లో పోలీసులు పరిశీలించి వారి కదలికలను గుర్తిస్తూ ఆరా తీస్తున్నారు. పోలీసులకే పట్టుకోండి చూద్దాం.. అంటూ సవాల్

గస్తీ నిర్వహిస్తున్నాం

జిల్లా వ్యాప్తంగా నిఘా నిర్వహిస్తూ రాత్రి సమయంలో పోలీసుల ద్వారా గస్తీ పెట్టాం. వరుస చోరీలు జరిగిన ప్రదేశాల్లో దొంగల కదలికలను ఆరా తీస్తున్నాం. దొంగలను పట్టుకునేందుకు పోలీస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. ఈ మధ్యకాలంలో జరిగిన ఒక దొంగతనం కేసును ఛేదించాం. మిగతా కేసుల్లో పలు కీలక విషయాల ద్వారా దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం.

- సత్యనారాయణ, డీఎస్పీ గద్వాల

జిల్లా కేంద్రంలో లింగంబావి కాలనీలో ఓ ఇంట్లో దొంగతనం జరిగిన దృశ్యం (ఫైల్)

విసురుతున్నట్లు సంకేతాలు వ్యక్తమవుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. వరుస చోరీలు జరగుతున్నా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు తప్పా.. రికవరీ చేయకపోవడం ఏంటని వారంతకివారే చర్చ చేసుకుంటూ ఆరోపణ చేసుకుంటున్నారు. దొంగతనం చేసే ఇల్లును పదేపదే మాటేసి, నిఘా పెట్టి ఇల్లును గుల్ల చేస్తూ దోచేస్తున్నారు. వరుస దొంగతనాల దెబ్బకు ఇంట్లో విలువైన వస్తువులు, నగదు పెట్టాలంటేనే ప్రజలు ఆలోచన చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో జిల్లా కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి ఇంట్లో 30 తులాల బంగారం, రూ.10లక్షల నగదును అపహరించుకుపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బాధితుడిని చేరుకొని దొంగతనంపై ఆరా తీశారు. అనంతరం ఎస్పీ రితిరాజ్‌కు ఫోన్‌లో దొంగతనాలు చేసే వ్యక్తులను త్వరగా పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో పోలీసుల గస్తీని పెంచాలని, దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని కోరారు.

సరైన ఆలోచనతోనే ఉత్తమ జీవితం

- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు లక్ష్మణ్

ఆత్మకూరు,ఏప్రిల్ 7: సరైన ఆలోచన, నిర్ణయాలతోనే ఉత్తమ జీవితం అనుభవించగలమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎంవీ. రామన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పదో తరగతి ముగిసిన తర్వాత, ప్రస్తుతం పదో తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థులు తమ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరించారు. కృతనిశ్చయతంతో తీసుకునే నిర్ణయం, సంకల్ప బలం ఉత్తమ సత్ఫలితాలను అందిస్తున్నదన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి ఉత్తమంగా రాణిస్తేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలమన్నారు. విస్తారమైన ఆలోచనలతో ఉన్నత లక్ష్యమే హద్దుగా పయనిస్తే విజయాలు బాసటగా నిలుస్తాయన్నారు. అలవాట్లను విస్మరించి దినచర్యలో క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తే ప్రతిఒక్కరూ విజ్ఞానవంతులవుతారన్నారు. ఎలాంటి అనుమానాలు వచ్చినా ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకున్నప్పుడే పరిపక్వత చెందిన వ్యక్తిత్వం సొంతమవుతుందన్నారు. మారుమూల ప్రాంతంలో ఎన్నో సాంకేతిక, ఆధునిక హంగులతో విద్యనందిస్తున్న ఎంవీ. రామన్ పాఠశాల చైర్మన్ శ్రీధర్‌గౌడ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తనలోని నైపుణ్యాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తిగా శ్రీధర్‌గౌడ్‌ను ఆయన ఎంతగానో అభిమానిస్తానన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ ఆన్సీశ్రీధర్ లక్ష్మణ్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతగానో ఉత్సాహంగా పాల్గొన్న కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రేరేపిస్తున్న సైకాలజిస్ట్ లక్ష్మణ్

బట్ట బ్యాగులను బహూకరిస్తున్న దృశ్యం

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం..

- గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యకళ

వనపర్తి టౌన్, ఏప్రిల్ 7: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామని గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యకళ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అనూస్ అకాడమీ హాల్‌లో హరిత ఘర్ సమావేశాన్ని జిల్లా గ్రామ భారతి, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమెతోపాటు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుకర్‌స్వామి, అనూస్ అకాడమీ వ్యవస్థాపకురాలు అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేదం, పెరటి తోటల పెంపకం, భూ సుపోషణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదేవిధంగా సహాయ వ్యవసాయ సంచాలకుడు హుస్సేన్‌బాబు వాననీటి సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. సోలార్ పవర్‌ను వినియోగించుకునే విధానం గురించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతులు, పొదుపు, ఇంట్లోని వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేసుకునే విధానాలపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షకులు సురేశ్‌గుప్తా నిత్య జీవితంలో ప్లాస్టిక్ నిషేధం కోసం ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో, పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలో సోదాహరణంగా వివరించారు. అనంతరం సైకిల్‌పై పాఠశాలకు వెళ్తున్న విద్యార్థిని, ఇంట్లో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న ప్రశాంతి, ఎలక్ట్రికల్ స్కూటర్ వాడుతున్న రవిసాగర్, పచ్చదనం ఆవశ్యకతను వివరిస్తూ పాట పాడిన గంధం నాగరాజు, మిద్దెపై తోట ఏర్పాటు చేసుకున్న విజయ్‌కు పర్యావరణ పరిరక్షకులు సురేశ్‌గుప్తా బట్ట బ్యాగులను అందజేశారు. అదేవిధంగా ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో గ్రామ భారతి జిల్లా అధ్యక్షుడు బాలస్వామి, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ ప్రముఖ్ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంతరాయానికి సహకరించాలి

గట్టు, ఏప్రిల్ 7: గట్టు సబ్‌స్టేషన్ పరిధిలో 8వ తేదీన మరమ్మతులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ(ఐజ), గట్టు ఏఈ చిన్నయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మిట్టదొడ్డి సబ్‌స్టేషన్ పరిధిలోని చాగదోణ 11కేవీ ఫీడర్‌కు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను విద్యుత్ సిబ్బంది తొలగించనున్నట్లు చెప్పారు. ఈ కారణాలతో గట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని గట్టు, రాయాపురం, గంగిమాన్‌దొడ్డి, స ల్కాపురం, ఎల్లందొడ్డి, మిట్టదొడ్డి సబ్‌స్టేషన్ పరిధిలోని చాగదోణ, చిన్నోనిపల్లిలో మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ, ఏఈ తెలిపారు. విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

అయిజ మండలంలో..

అయిజ, ఏప్రిల్ 7 : విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో భాగంగా సోమవారం టీటీదొడ్డి ఫీడర్ విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నారని అందుకని మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ గోవిందు, ఏఈ నరేందర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అలాగే పట్టణ పరిధిలోని ఇండస్ట్రీయల్ ఫీడర్ కింద కొత్త పరిశ్రమకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం, మరమ్మతులు చేస్తున్నారన్నారు. అయిజ మండలంలోని ఉత్తనూర్, చిన్నతాండ్రపాడు, టీటీదొడ్డి, పట్టణంలోని ఉత్తనూర్ చౌరస్తా, రాయిచూర్ చౌరస్తా, ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్, కర్నూల్ రోడ్డు తదితర కాలనీలకు అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

కొత్త జీవితానికి నాంది ఉగాది

వనపర్తి టౌన్, ఏప్రిల్ 7: కొత్త జీవితానికి నాంది ఉగాది అని ప్రముఖ వైద్యుడు రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం రాత్రి సాహితీ కళావేదిక, డాక్టర్ రమేశ్‌బాబు సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు ప్రజల తొలిపండుగ ఉగాది అని ఇప్పటికీ ప్రజల జీవన విధానానికి నాంది సూచికగా ఈ పండుగను నిర్వహించుకుంటారన్నారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనంలో కవులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక నాయకులు నారాయణరెడ్డి, జనజ్వాల, స్వరాజ్యం, శివరాజలింగం, చందాపురం బుచ్చయ్య, బాలస్వామి, బైరోజు చంద్రశేఖర్, చెన్నపద్మ, ప్రేమలత, సుజాతమ్మ, వీరాచారి తదితరులు ఉన్నారు.

కవులను సన్మానిస్తున్న నిర్వాహకులు

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పార్థివదేహంపై పూలమాల వేస్తున్న నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, ఏప్రిల్ 7: మండలంలోని వడ్డెవాటతండాకు చెందిన పీఏసీసీఎస్ డైరెక్టర్ రాంలాల్‌నాయక్ తండ్రి నీల్యానాయక్(80)గత ఆదివారం మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులల ద్వారా సమాచారం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి వడ్డెవాటతండాకు చేరుకొని రాంలాల్‌నాయక్‌ను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, జేసీబీ రాములుసాగర్ తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

రాజోళి, ఏప్రిల్ 7: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కోడ్ అమలుల్లో భాగంగా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద కేంద్రబలగాలతో గస్తీ నిర్వహిస్తూ పోలీస్ అధికారులు నిఘాను పెంచుతున్నారు. మండల కేంద్రం సరిహద్దులో ఉన్న చెక్‌పోస్ట్‌లో పోలీసులు 24గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నారు నగదు, మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తూ వ్యక్తుల వివరాలను తెలుసుకుంటున్నారు

సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది

రంజాన్ తోఫా అందజేత

మదనాపురం, ఏప్రిల్ 7: రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు మాజీ సర్పంచ్ రాంనారాయణ రంజాన్ తోఫాను అందజేశారు. మండల కేంద్రంలోని జామియా మసీదులో ఆదివారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాంనారాయణ ముస్లిం మత పెద్దల సమక్షంలో సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మార్కెట్ మాజీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు రంగన్న, వెంకటేశ్, కుమార్, కరుణాకర్ పాల్గొన్నారు.

జామియా మసీదులో సరుకులు అందజేస్తున్న మాజీ సర్పంచ్ రాంనారాయణ

చలివేంద్రం ప్రారంభం

పెబ్బేరు, ఏప్రిల్ 7: పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సామాజికవేత్త ఏబీజే సత్యం సాగర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు తనవంతు సాయంగా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు

కర్ణాటక మద్యం పట్టివేత

గట్టు, ఏప్రిల్ 7: కర్ణాటకలోని జంబలదిన్నె వైన్స్ నుంచి ఏపీలోని కర్నూలుకు మద్యాన్ని తరలిస్తుండగా.. గట్టు పోలీసులు బలిగేర చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు పోలీసులు చెక్‌పోస్ట్ వద్ద మాటు వేశారు. ఈ సమయంలో ఆటో రాగా దాన్ని ఆపి తనిఖీ చేయగా.. కర్ణాటక మద్యం కాటన్లు కనిపించాయి. కాటన్లలో 129.6 లీటర్ల మద్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించి బోయ రంగన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

స్వాధీనం చేసుకున్న మద్యం కాటన్లతో పోలీసులు

అవసరం ఉంటేనే బయటికి రావాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఏప్రిల్ 7: జిల్లాలో ఎన్నడూ లేనివిధంగా ఎండలు వడగాల్పులు వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ జిల్లా ప్రజలకు సూచించారు. అత్యవసర పనులు ఉంటే తప్పా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు బయట తిరగొద్దని, క్రమం తప్పకుండా మంచినీరు తాగుతూ ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎండల్లో బయటికి వెళ్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో బయటికి వెళ్లిన గొడుగులు, తలపై టోపీ ధరించాలని, ఓఆర్ఎస్ తాగాలని, వడదెబ్బ తగిలినట్లు ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే ఓఆర్ఎస్ నీళ్లు తాగుతూ వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఆశ, ఆంగన్‌వాడీ కార్యకర్త వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి పీహెచ్‌సీల్లో వడదెబ్బకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొబ్బరి నీళ్లు, వాటర్ మెలన్ పండ్లు, మోసంబి వంటివి తరుచుగా తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో వడగాల్పుల తీవ్రత అధికమయ్యే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చారికలు జారీ చేసినందుకు జిల్లా ప్రజలు వడదెబ్బ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

ఉండవెల్లి, ఏప్రిల్ 7 : మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ సత్యనారాయణ ఆదివారం సందర్శించారు. వారం కిందట మండలంలోని కంచుపాడు గ్రామానికి చెందిన పాముల ఆంజనేయులును విక్రమ్‌ఆచారి కుటుంబ సభ్యులు కులం పేరుతో ధూషించారనే కేసు నమోదు కావడంతో ఆదివారం డీఎస్పీ గ్రామానికి వెళ్లి ఘటనకు గల కారణలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 24గంటల పాటు గ్రామాల్లో గస్తీ నిర్వహించి మద్యం, నగదు పంపిణీపై నిఘా ఉంచాలని సిబ్బందికి అదేశించారు.

శేషంపల్లిలో ప్రీమియర్ లీగ్ ప్రారంభం

మల్దకల్, ఏప్రిల్ 7: మండలంలోని శేషంపల్లిలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు, బీఆర్ఎస్ నాయకులు బ్రహ్మానందరెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, సత్యారెడ్డి, రాముడు, సత్యన్న, శ్రీనివాసులు, వెంకట్రాములు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

వడ్డేపల్లి, ఏప్రిల్ 7: మండలంలోని జూలేకల్ గ్రామంలో ఉగాది పండగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు అంజి, వెంకట్ తెలిపారు. మొదటి బహుమతి రూ.10,016కి శివారెడ్డి , ఈరమ్మ, చిన్న తిమ్మయ్య గౌడ్, రెండో బహుమతి రూ.5016కి ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

తూములో రాయి తొలగింపు

పాన్‌గల్, ఏప్రిల్ 7: మండలంలోని కేతేపల్లి గుండ్ల చెరువు పడమర తూములో సాగునీరు రాకుండా అడ్డుపడిన రాయిని ఇరిగేషన్ అధికారి తిరుపతయ్య ఆధ్వర్యంలో రైతులు జేసీబీతో ఆదివారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయి అడ్డుపడి నీరు సాఫీగా రాక పంటలు ఎండిపోతున్న దృష్ట్యా తూముకు అడ్డంగా ఉన్న